# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం | 2 | మే | 2025 | పేజీలు: 7


ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఎంపిక

## పారదర్శకంగా ఉండాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



2

ఇచ్చోడ సమీపంలో జాతీయ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

### ఐదు పశువులు, ఒక మహిళ మృతి, పలువురికి గాయాలు

### ఆర్టీసీ బస్సు, ఆటో , ఓ లారీ పాక్షికంగా ధ్వంసం





**ఇచ్చోడ రూరల్, మే 1, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం సమీపంలోని రాణి జిన్నింగ్ ఎదుట జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక మహిళ తోపాటు ఐదు ఆవులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీ సుల కథ నం ప్రకారం వివరాలి లా ఉన్నాయి. గురు వారం మధ్యాహ్నం జాతీయ రహదా రి 44 పై ఇచ్చోడ మండలం కొ కస్ మన్నూర్ రోడ్డు వద్ద ఆక స్మాతుగా రోడ్డు పై వచ్చిన ఆ వులను కాపాడే క్రమంలో బ్రేక్ వేసిన ఆర్టీసీ బస్సును వెనక నుంచి వచ్చిన లారీ టాంకర్ డీ కొట్టగా బస్సు డామేజ్ అయి డివైడర్ పైకి ఎక్కింది. లారీ అ దుపు తప్పి పక్కనే వెళ్తున్న ఆ టోను, మరో ఆటో టీవీఎస్ ఎక్సెల్ ను డీ కొట్టగా ఆటో లో వెళ్తున్న 5 గురు, జేబుస్ లో వెళ్తున్న 10 మందికి, టీవీఎస్ వాహనం పైన ఉన్న ఇద్దరికీ గా యాలు అయ్యాయి. గాయాలై న వారందరినీ 108 ద్వారా వెం టనే ఆదిలాబాద్ రిమ్స్ ఆస్ప త్రికి తరలించారు. బస్సు లో ప్ర యాణిస్తున్న మాండగాడ గ్రామానికి చెందిన మేకల భీమ క్క రిమ్స్ లో చికిత్స పొందు తూ మృతి చెందారు. ఇందులో 5 ఆవులు కూడా ఘటన స్థ లంలోనే మృత్యువాత పడ్డా యి. ఈ ప్రమాదానికి కారణం అయిన ఆవుల యజమాని పై ఎస్ ఐ తిరుపతి కేసు నమోదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ భీమేష్ తెలిపారు. పశు వులను రోడ్డు పైకి వదిలి ప్ర మా దలకు కారణం అయిన పశువుల యజ మానుల పై కే సు నమోదు చేసి చట్ట పరమై న కఠిన చర్యలు తీసుకుంటా మని చెప్పారు.



రైతులకు అందుబాటులో

# పత్తి విత్తనాలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్ కుగాను రైతులకు సరిప డా పతి విత్తనాలు సిద్ధంగా ఉ న్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సమీక్షలో వానాకా లానికి సంబందించిన పత్తి విత్త నాల లభ్యత గురించి కంపెనీ ల వారిగా, డిస్ట్రిబ్యూటర్ల వారి గా అడిగి తెలుసుకుని, వ్యవ సాయ శాఖకు విత్తనాల లభ్య త గురించి క్రమం తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచిం చారు. రానున్న ఖరీఫ్ కాలానికి పత్తి విత్తనాల లభ్యత విరివి గా ఉందని, ఎటువంటి కొరత లేకుండా ముందస్తుగా కంపెనీ ల నుండి విత్తన సరఫరా ప్రణా ళికను సిద్ధం చేయించి రోజు వారి విత్తన లభ్యతను వ్యవ సాయశాఖ ద్వార ప్రజలకు స మాచారం ఇచ్చే విధంగా చర్య లు తీసుకోవాలని సూచించా రు. ఈ ..మిగతా 2లో

# కార్మిక హక్కుల సాధనకై పోరాడుదాం

### దుర్గం.దినకర్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**వాంకిడి, మే 01( ప్రజా జ్యోతి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్మికులు హక్కుల సాధనకై పొరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ పిలిపునిచ్చారు. వాంకిడి మండలంలోని ఖీరిడి గ్రామంలో శాఖ కార్యదర్శి దుర్గం,నిఖిల్ ఎర్రజెండా ఎగురావేసి అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ ముఖ్య అతిథిగా వెళ్లి మాట్లాడుతూ 1886లో చికాగో నగరం లో 8గంటాల పని సాధన కోసం తుపాకీ గుండ్లకు ఎదురేగిన కార్మికులు పెట్టు బడిదారులు ముష్కరుల తుపాకీ గుళ్ళకి గుండె చూపిన దిరులు. ఎరులై పరినా రక్తం నుండి ముంచి ఎత్తిన జెండా ఎర్రజెండా, ఆనాటి స్పూర్తితో అమరుల త్యాగంతో ఆనాడు సాధించుకున్న హక్కుల రక్షణ కోసం ఈనాడు మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందనీ అన్నారు. కార్మికులంతా బానిసలై యంత్రాలలో యంత్రాలై యంత్రాలకు కందనీ ఆవిరై చితికిపోయిన వారే రోజుకు 12 గంటలు ఫాసిస్తూ ప్రభుత్వం చట్టం చేయడం దారుణమాని అన్నారు. 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎర్రజెండా యేశక్తి ఆపలేదని అన్నారు. కార్మికులతో రోజుకు 16 నుంచి 20గంటలు పనిచేయించే వాళ్ళని అన్నారు. పనిచేసే కర్మకారాలలో సరైన సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. దీంతో కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన శ్రమను మరవడానికి కాస్త విశ్రాంతి తీసుకున్న దిక్కర నేరం కింద జరిమానా విధించేవారని అన్నారు. నేపథ్యంలో కార్మికులలో తిరుగుబాటు మొదలై కార్మిక ఈ సంఘాల నిర్మాణం ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని కర్మాగారాల్లో కనీస వసతులు కల్పించాలని తగినంత విశ్రాంతిని ఇవ్వాలని కోరుతూ కార్మిక వర్గం విప్లవ శంఖం పూరించిందన్నారు ఈ పోరాటంలో ఎంతోమంది కార్మికులు మరణించినారని తమ హక్కులను సాధించుకున్నారని వారి స్ఫూర్తి కి గుర్తుగా జరుపుకునేదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే అన్నారు 1886లో చికాకు కార్మికులు తమ విలువైన నెత్తురును పారించి 8 గంటల పని దినాల హక్కులను సాధించాలని 137 సంవత్సరాల క్రితం సాధించుకున్న హక్కు నిత్యం ఉల్లంఘనలకు గురై నేడు పబ్లిక్ ప్రైవేట్ రంగ సంస్థలు ఇంకా అదనపు విలువను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నాయకులు. జడి. తిరుపతి,వడ్లూరి,శ్రీకాంత్,బైరాగోనే,తిరుపతి,వెంకటేష్,సురేష్,ఆనంద్,జానికి రావు,సుభాష్, నందేవ్ అనిల్,శ్యామ్ రావు తదితరులుపాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో పత్తి విత్తనాలు

**మొదటి పేజీ తరువాయి...**

సమావేశంలో పాల్గొన్న వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ పోలీసు శాఖ సిబ్బంది తమతమ మండల పరిధిలో విత్తన డీలర్లతో సమావేశం ఏ ర్పాటు చేసి రాబోవు వానాకా లంలో విత్తన లభ్యతా, నకిలీ విత్తనాలను అరికట్టడానికి చ ర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. అదే విధంగా మండలం లోని ట్రాన్స్పోర్ట్ ఏజన్సీలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విరివిగా తనిఖీ చేసి ఏదైనా వి త్తనాలు బిల్లులు లేకుండా రవాణా చేసినచో కఠిన చర్య లు తీసుకోవాలని ఆదేశించా రు. ముఖ్యంగా, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్త రణ అధికారులు గ్రామాల వారి గా షెడ్యూల్ తయారు చేసి రై తులకు విత్తన కొనుగోలులో తీ సుకోవలసిన జాగ్రత్తల పైన, న ఖిలీ విత్తనాలను గుర్తించడం లో అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. గత సంవత్సరం మాది రిగా రెవెన్యూ, పోలీస్, వ్యవ సాయ శాఖ అధికారులను గో దాములలో పఠిష్ట నిఘా ఏర్ప రచి ఎలాంటి బ్లాక్ మార్కెట్ కు పత్తి విత్తనాలు తరలకుండా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. మన జిల్లాలో ఈ సంవత్సరం 4,40,000 ఎక రాలలో పత్తి పండించవచ్చని అంచనా వేశారు. ఇందుకు గాను 11,00,000 విత్తన ప్యా కెట్లు వివిధ కంపెనీల హైబ్రిడ్ లు అవసరం కాగా, కంపెనీలు 21,60,000 ప్యాకెట్లు అందు బాటులో ఉంచడం జరుగు తుందని, ఈ సంవత్సరం పత్తి విత్తనాలు విరివిగా అందుబా టులో ఉంటాయని,వ్యవ సా య శాఖ ఈ విషయాన్ని రైతు ల్లో తెలియజేయాలని తెలిపా రు. ఈ సమావేశంలో అడిషన ల్ కలెక్టర్ శ్యామల దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్ట ర్ సలోని ఛబ్రా, ఆర్డీఓ వినోద్ కుమార్,డి ఎస్ పి జీవన్ రెడ్డి, డి ఎస్ పి ఐ బి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర స్వా మి, జిల్లాలోని ఏడిఎలు, తహ సిల్దార్ లు వ్యవ సాయ అధి కారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇలాంటి అవినీతి అక్రమాలకు తావివ్వ వద్దని ఆయన మున్సిపల్ అధికా రులకు సూచించారు. గురు వారం వార్డ్ ఆఫీసర్లతో మున్సి పల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావే శం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై చర్చించారు. ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందేవిధంగా చూసే బా ధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నా రు. అనర్హులు ఉంటే వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని ఆదేశించారు.


# రేణుకా సిమెంట్ భూ నిర్వాసితులకు న్యాయం ఏది?

### బిఆర్ఎస్‌తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమైంది

### మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో మే 1 (ప్రజా జ్యోతి)** రేణుక సిమెంట్ పరిశ్రమ భూ ముల విషయంలో గతంలో హంగామా సృష్టించిన స్థానిక ఎమ్మెల్యే ఇప్పుడెందుకు రైతు లకు న్యాయం చేయలేక పో తున్నారని మాజీ మంత్రి జోగు రామన్న ప్రశ్నించారు. రేణుక సి మెంట్ కచ్చితంగా ప్రారంభం అవుతుందని ,, స్థానిక ఎంపీ ఎ మ్మెల్యే పలుమార్లు హామీ ఇ చ్చినప్పటికీ ఇంతవరకు ఎ లాంటి స్పందన లేదని,సీసీఐ పరిశ్రమ ప్రారంభం దిశగా కేం ద్రం పై ఒత్తిడి పెంచాలని డి మాండ్ చేశారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పరిపాలన పరమైన సౌ లభ్యం కోసం గత బిఆర్ ఎస్ ప్రభుత్వం నూతన మండలాల ను ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. సాత్నాల మండల ఏర్పాటు ప ట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండ లంలోని రాంపూర్ గ్రామంలో అభినందన సభ నిర్వహించా రు. ఈ కార్యక్రమ ముఖ్య అతి థులకు గ్రామస్థులు డప్పు చ ప్పుళ్ళ నడుమ ఘన స్వాగ తం పలికారు.జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో హెూరెత్తిం చారు. మాజీమంత్రి జోగు రా మన్న ను శాలువాలతో సత్క రించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మాజీమంత్రి జోగు రామన్న మాట్లాడుతూ పల్లె ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యంగా గత ప్రభుత్వం అనేక పథకాల ను సమర్ధవంతంగా అమలు చేసిందన్నారు. నూతన మండ లాల ఏర్పాటుతో పరిపాలన పరమైన సౌలభ్యంతో పాటు పల్లెల అభివృద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు. బూట కపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తోం దని ఆక్షేపించారు. గత ప్రభు త్వం లో మంజూరైన పనుల ను స్థానిక ఎమ్మెల్యే ఆలస్యం గా ప్రారంభిస్తూ ఆ క్రెడిట్ ను వారి ఖాతాలో వేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రారం భించిన పనుల ప్రొసీజర్ ను చూపించడంలో స్థానిక ఎమ్మె ల్యే విఫలం అయ్యారని అన్నా రు. ఈ కార్యక్రమంలో గంద్రత్ రమేష్, మెట్టు ప్రళద్, చందాల రాజన్న,దేవన్న, భరత్,శ్రీరామ్, వసంత్, వెంకటి, ఆనంద్ రా వు, తాహెర్, బట్టు సతీష్, తది తరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**రామకృష్ణాపూర్, మే01 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమనికి చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి రాజా రమేష్ హాజరై మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో బుధవారం విడుదల చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లిస్ట్ లో అవకతవకలు జరగాయని పేర్కొన్నారు. వాటిని పేదవారికి కాకుండా ఆస్తి, ఇండ్లు ఉన్న వాళ్లకే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం సరికాదని తెలిపారు. గతంలో అర్హుల జాబితాలో నిరుపేదల పేర్లు వచ్చిన, నిన్న ప్రకటించిన అర్హుల జాబితాలో వారి పేర్లు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇట్టి జాబితాను పున పరిశీలించి రి సర్వే నిర్వహించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. లేనియెడల డబుల్ బెడ్ రూమ్ ల వద్ద పేద కుటుంబాలతో ధర్నా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, బడికల సంపత్, మాజీ కౌన్సిలర్లు రేవెళ్లి ఓదెలు, జిలకర మహేష్, పారుపల్లి తిరుపతి, గడ్డం రాజు, బొమ్మ భూమయ్య గౌడ్, నందిపేట సదానందం, ఆశనవేని సత్యనారాయణ, వేనంక శ్రీనివాస్, చంద్రమౌళి, టైలర్ రాజు, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, కలీం, దబ్బేటి సంతోష్, కరుణాకర్, కుర్మ దినేష్, దేవి సాయి కృష్ణ, కొండ కుమార్, మనీ, శివ, నవీన్, మహిళా నాయకురాల్లు అమ్మక్క, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే దినోత్సవం

**లక్షెట్టిపేట, మే 1(ప్రజాజ్యోతి):** కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్,బీజేపీ సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు దొండ ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలో కార్మికులతో కలిసి మే డే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో లో అమరుల రక్తంతో తడిసి ఎర్రజెండా గా అవతరించింది అన్నారు. కార్మికులను 16 గంటలు పని చేస్తూ కట్టు బానిసలుగా తయారు చేస్తూ నిరంకుశంగా అణచివేస్తున్నందుకు గాను నిరసనగా 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీ నిర్వహించినారు. అట్టి ర్యాలిపై పోలీసులు జరిపిన కాల్పులలో ఎంతోమంది కార్మికులు వీర మరణం పొందారన్నారు. వారి పోరాట ఫలితంగా ప్రపంచమంతా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు కోడులుగా మారుస్తూ కార్మిక హక్కుల్ని హరిస్తుందనితెలిపారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గమంతా సంఘటితమై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను రక్షించుకొనటానికి సమరశీల పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్,స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమిస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత,పిఎఫ్ ,ఈఎస్ఐ,పెన్షన్ తదితర చట్టబద్ధత హక్కులను అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల ప్రకాశం,కళ్యాణం రవి,సునీల్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జైనూర్ ఏస్ఐ రవికుమార్‌కి సన్మానం



**జైనూర్ మే 01 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ పోలీస్ స్టేషన్ యాందూ నూతనంగా భాద్యతలు స్వీకరించిన రవికుమార్ ఏస్ ఐ కి బిజెపి పార్టీ మండల ఆద్యక్షుడు మెశ్రం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం రోజున సన్మానం చేశారు అనంతరం వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని ఏస్ ఐ రవికుమార్ తెల్పారు శాంతి భద్రతలకు అందరూ సహకరించాలని తెల్పారు ఈ కార్యక్రమంలో అర్జున్ దిలీప్ రూప్ దేవ్ గోపాల్ రూప్ దేవ్ సుదర్శన్ నాగోరావు సింగు చందు తదితరులు ఉన్నారు

## సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించండి

### దేవేందర్ రావు, సీఐ చెన్నూర్

ప్రజాజ్యోతి మే 1(చెన్నూర్) సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని చెన్నూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెన్నూరు సీఐ దేవేందర్ రావు హెచ్చరించారు. ఓ వ్యక్తిని కానీ ఒక వర్గాన్ని కానీ కించపరిచే విధంగా లేదా నిందించే విధంగా సోషల్ మీడియా ఫేస్బుక్, వాట్సప్ గ్రూపులలో ఎలాంటి పోస్టులు చేయవద్దని ఆయన సూచించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన పోస్టును షేర్ చేసిన



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అభ్యంతరకర పోస్టులు పెడితే దానికి పూర్తి బాధ్యులు వాట్సప్ గ్రూప్ అడ్మిన్ లే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మవద్దని సీఐ దేవేందర్ రావు సూచించారు.



## ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

రామకృష్ణాపూర్, మే01 (ప్రజాజ్యోతి): రామకృష్ణాపూర్ పట్టణంలో 139 వ మేడే ఉత్సవాలను ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో పలు డిపార్ట్మెంట్లలో, పట్టణ కూడలిలో, యూనియన్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ మాట్లాడుతూ చికాగో అమరవీరుల స్ఫూర్తిని నిదర్శనంగా కార్మిక చట్టాలను పోరాటాలతోనే కాపాడుకోవాలని అన్నారు. కార్మికులందరూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసనగా 44 చట్టాలను నాలుగు కోర్సుగా చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా పిలుపునిచ్చారు. మనం అనుభవిస్తున్న హక్కులు చట్టాలు అన్నీ పోరాటాలతో సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. మే 20న తలపెట్టిన ఒక్కరోజు టోకెన్ సమ్మెను కూడా కార్మిక లోకం సింగరేణి వ్యాప్తంగా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్ప కాయల లింగయ్య, సిహెచ్పి ఫిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ, కమిటీ మెంబర్లు వేణుగోపాల్, మండల శ్రీనివాస్, సిరాజుద్దీన్, కిషోర్ కుమార్, డొక్కు శ్రీనివాస్, క్రాంతి కుమార్, ప్రజ్వత్ కుమార్, జంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే జగద్గురువు భగవద్రామానుజాచార్యుల జయంతి

### విశిష్టాద్వైత స్థాపకులు , శ్రీ వైష్ణవ సంప్రదాయ ప్రచారకులు 1008వ జయంతి సందర్భంగా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే1 , (ప్రజాజ్యోతి). మద్రాసుకు 30 మైళ్ళ దూరంలో ఉన్న శ్రీపెరుంబుదూరులో శ్రీమాన్ ఆసూరి 'సర్వక్రతు' కేశవ సోమయాజి దీక్షితార్ మరియు కాంతిమతి అను పుణ్య దంపతులు ఉండేవారు. వేదాలలో చెప్పబడిన అన్ని యజ్ఞాలనూ పూర్తిచేసి 'సర్వక్రతు' బిరుదును పొందిన కేశవ సోమయాజి, ఎంతకాలానికీ తమకు సంతానం కలుగక పోవటంతో, భార్య కాంతిమతితో కలసి, తిరువళ్ళిక్కేణి ఒడ్డున ఉన్న పార్థసారథి స్వామి దేవాలయంలో యజ్ఞాల ద్వారా ఆ స్వామిని మెప్పించి సంతానం పొందే ఉద్దేశంతో శ్రీపెరుంబుదూరును వదిలి వెళ్ళారు.ఆ స్వామి అనుగ్రహం వల్ల వీరిరువురికి ఒక సంవత్సరం అనంతరం జన్మించిన శిశువు రామానుజాచార్యుడు. 'శ్రీ వైష్ణవ ఆచార్య పరంపర' అను సాంప్రదాయక గ్రంథం ప్రకారం, ఈ పుణ్యదినం కలియుగ సంవత్సరం 4118, పింగళ వర్షం, చైత్ర మాసం, తిరువాదిరై రాశి ఆరుద్ర నక్షత్రం, శుక్లపక్ష పంచమి, శుక్రవారం. ఆంగ్ల కాలమానం ప్రకారం ఈ తేదీ క్రీ.శ. 1017, ఏప్రిల్ 13 శిశువు యొక్క జనన మాసం, మరియు రాశి దశరథ పుత్రులైన లక్ష్మణ శత్రుఘ్నుల జన్మ మాస రాశులతో సరితూగటం వల్ల, శిశువు మామ అయిన పెరియ తిరుమల నంబి శ్రీశైలపూర్ణుడు ఆ శిశువు ఆదిశేషుని అవతారమని భావించి, "ఇళయ పెరుమాళ్" అనే నామధేయాన్ని నిర్ధారిస్తాడు. శిశువు శరీరంపైన ఉన్న కొన్ని పవిత్రమైన గుర్తులను గమనించిన పెరియ తిరుమల నంబికి, నమ్మాళ్వార్ తన 'తిరువోయ్‌మొళ్ళి' అను గ్రంథంలో పేర్కొన్న శ్రీవైష్ణవ సంప్రదాయాభివృద్ధికి పాటుపడగల గొప్ప సన్యాసి, గురువు, ఈ శిశువేనన్న నమ్మకం కుదిరింది. రామానుజులు తన జీవితకాలంలో విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని బలంగా ప్రతిపాదించడం, పలు ఆలయాల్లో మూర్తులను విష్ణు సంబంధమైన విగ్రహాలుగా నిరూపించడం, ఎన్నో ఆలయాలకు సుస్పష్టమైన ఆగమ విధానాలు, పరిపాలన పద్ధతులు ఏర్పరచడం వంటి కార్యకలాపాలు నిర్వహించారు. ఆ క్రమంలో విస్తృత పర్యటనలు, వాద ప్రతివాదాలు చేశారు. తిరుమలలోని మూలవిరాట్టు (ధ్రువబేరం) విష్ణుమూర్తి విగ్రహం కాదని, శక్తి విగ్రహమో, శివ ప్రతిమో, సుబ్రహ్మణ్యమూర్తో కావచ్చని వివాదం చెలరేగింది. తిరుమల ప్రాంతాన్ని పరిపాలిస్తున్న యాదవరాజు వద్దకు శైవులు ఈ వివాదాన్ని తీసుకువెళ్ళి వాదించి తిరుమలలో జరుగుతున్న వైష్ణవ పూజలు ఆపుచేయించి శైవారాధనలకు అవకాశం ఇమ్మని కోరారు. పలువురు వైష్ణవుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న రామానుజులు యాదవరాజు కొలువుకు వెళ్ళి వాదించారు. శైవులతో జరిగిన వాదనలో పలు పౌరాణిక ఆధారాలను, శాస్త్ర విధానాలను సాక్ష్యాలుగా చూపి ఓడించారు. శైవులు ప్రత్యక్ష ప్రమాణాన్ని కోరారనీ, రామానుజులు వేంకటేశ్వరుని విగ్రహం ఎదుట బంగారంతో చేయించిన వైష్ణవాయుధాలు, శైవాయుధాలు, శక్తి ఆయుధాలు పెట్టి ఏ దైవానివైతే ఆ ఆయుధాలే స్వీకరించు అని ప్రార్థించి తలుపులు మూశారని ప్రతీతి. రాత్రి అత్యంత కట్టుదిట్టాల నడుమ గడవగా తెల్లవారి తలుపులు తెరిస్తే ధ్రువబేరానికి శంఖ చక్రాలు ఆయుధాలుగా కనిపించాయంటారు. మొత్తానికి తిరుమలలోని మూలవిరాట్టు శ్రీనివాసుడేనని వాదన ద్వారా నిర్ధారించడంతో తిరుమలపై వైష్ణవ ఆరాధనలకు యాదవరాజు అంగీకరించారు. అనంతర కాలంలో తిరుమలలో కైంకర్యాలు సక్రమంగా జరిగేలా చూసేందుకు రామానుజులు ఏకాంగి వ్యవస్థను ఏర్పరిచారు. తర్వాతి కాలంలో ఏకాంగి వ్యవస్థ జియ్యర్ల వ్యవస్థగా పరిణమించి స్థిరపడడంలోనూ



రామానుజుల పాత్ర కీలకం. తిరుపతిలో గోవిందరాజుల ఆలయాన్ని నిర్మింపజేసింది రామానుజులే. ఆ ఆలయం చుట్టూ ఆలయపూజారులకు అగ్రహారమిచ్చి, వీధుల నిర్మాణం చేపట్టి యాదవరాజు తన గురువైన రామానుజును పేరిట రామానుజపురంగా రూపకల్పన చేశారు. అదే నేటి తిరుపతి నగరానికి పునాది అయ్యింది. రామానుజాచార్యులు తాను స్వయంగా పాంచరాత్ర ఆగమాన్ని పాటించే వ్యక్తి అయినా తిరుమలలో పరంపరాగతంగా వస్తున్న వైఖానస ఆగమాన్ని కొనసాగించారు. ఐతే అప్పటికి ఉన్న వైదికాచారాలతోపాటుగా ద్రవిడవేదాలను, పాంచరాత్రాగమ ఆచారాలను కొన్నింటిని తిరుమల అర్చనా విధానంలో చేర్చారు. అంటరాని వారికి గుడిలో ప్రవేశం కల్పించడమే కాకుండా వారిని కైంకర్య సేవకు నియమించారు శ్రీ వైష్ణవ దాసులు తిరుమలలోని పలు కీలకమైన వ్యవస్థల ఏర్పాటులో, మూర్తి స్వరూపనిర్ధారణలో, ఆగమ పద్ధతుల్లో తిరుమల-తిరుపతిపైన రామానుజాచార్యునిది చెరగని ముద్ర. తనగురువు తనకు చెప్పిన తిరుమంత్రాన్ని ప్రజలందరికి తెలియజెప్పి తనమతం లో తరతమాలు లేవని నిరూపించినవాడు రామానుజుడు.తను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేయుటకు పూనుకొని ఆ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని సయితము చిరునగవుతో లాలించి గౌరవించేవాడు. తనను గౌరవింపమని తన మతాన్ని పెంపొందింపమని ఏరాజును అర్థించలేదు. వైష్ణవాన్ని బలవంతంగా ఎవరికి ఇప్పించలేదు. ఆనాడు కులోత్తుంగ చోళుడు తనకున్న అధికారగర్వంతో సామ్రాజ్యాలను కబళించాడు. ఆ రాజు శైవుడు. అందుచేతనే తన దేశంలో వైష్ణవుడు ఉండటానికి వీల్లేదని హింసలు పెట్టాడు. ఇట్టి పరిస్థితులు దేశంలో ఉన్నప్పటికి రామానుజుడు తన మతాన్ని ప్రచారం చేయుట ఆపలేదు. దేశంలో అందరు రామానుజుని ప్రతిభను గుర్తించారు. రామానుజుని ప్రతిభ కులోత్తుంగుని హృదయాన్ని మానని గాయం చేసింది. రామానుజుని వర్గం ఒక వైపున వైష్ణవ మత ప్రచారం చేస్తున్నది. మరొకవైపున కులోత్తుంగుడు దానిని నాశనం చేయుటకు పూనుకున్నాడు. కులోత్తుంగ ప్రధాని త్రిపురాంతకుడు ప్రేరణ వలన కులోత్తుంగుడు రామానుజుని పైన ద్వేషం ఏర్పరచుకొన్నాడు. రాజు, రామానుజుని బంధించాలని ప్రయత్నించాడు కాని సాధింపలేకపోయాడు. చివరకు కులోత్తుంగుడు తాను చేసిన తప్పిందాన్ని గ్రహించి, అటుపై జీవితంలో ఎదురైన సమస్యలకు తాళలేక సిగ్గుపడి దుఃఖపడి ప్రజలకు మతస్వాతంత్రం ప్రదానం చేసాడు. ప్రదానం చేసిన తరువాత ప్రజల పరిస్థితులు తెలుసుకొనకనే కులోత్తుంగుడు కన్నుమూసాడు. శైవ వైష్ణవ మతాలమధ్య జరిగిన ఉద్యమంలో రామానుజుడే చివరకు జయిస్తాడు.

### జిల్లా కేంద్రంలోని స్థానిక దేవరకోట లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో జయంతోత్సవములు.

శ్రీ వైష్ణవ సేవా సమితి ఆద్వర్యంలో స్థానిక దేవరకోట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భగవద్రామానుజా సన్నిధిలో నేటి ఉదయాత్పూర్వమే రామానుజ విగ్రహానికి పంచమృత అభిషేకం ,అలంకరణ అనంతరం రామానుజ అష్టోత్తర శతనామార్చన ,తిరుప్పల్లాండం ,తిరుప్పావై సేవాకాలం అలాగే నివేదన హారతి మంగళాశాసనం తర్వాత భక్తులకు తీర్థప్రసాద వినియోగం ఉంటుందని సేవాసమితి నిర్వాహకులు శ్రీ వైష్ణవ భాగవతోత్తములైన గోవిందుల శ్యామసుందర చార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుని తొలగింపు

### త్వరలో నూతన అధ్యక్షుని ఎంపిక

రామకృష్ణాపూర్, మే01 (ప్రజాజ్యోతి): పట్టణంలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ (259/19) నుంచి జర్నలిస్ట్ పత్రిక విలేఖరి కలువల శ్రీనివాస్ ను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తున్నట్లు గురువారం క్లబ్ సభ్యులు సమావేశమై తీర్మానం చేయడం జరిగిందని, క్లబ్ ప్రధాన కార్యదర్శి రామిల్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కలువల శ్రీనివాస్ క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఉంటూ క్లబ్ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తన వ్యక్తిగతంగా ప్రెస్ క్లబ్ ను వేరే క్లబ్ లో విలీనం చేస్తున్నట్లు ఇటీవల చేసిన ప్రకటనను క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు.ఈ విషయంపై బుధవారం మంచిర్యాల జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్షులు దేగ సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతిపత్రం అందజేశామని తెలిపారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలో క్లబ్ నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని, పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు గమనించలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, ప్రచార కార్యదర్శి రామిడి సాయి సృజన్, సంయుక్త కార్యదర్శి పోలు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

రామకృష్ణాపూర్, మే01 (ప్రజాజ్యోతి): మే డే సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్మికుల హక్కుల కోసం ప్రాణాలు అర్పించిన కార్మికులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ మెంబర్ తేజవత్ రాంబాబు మాట్లాడుతూ మానవ నాగరికత అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత ప్రాధాన్యమైనదని అన్నారు. వారి శ్రమ పట్టుదల అంకితభావమే సమాజ అభివృద్ధికి మూల స్తంభమని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధనకు చారిత్రాత్మకంగా రూపుదిద్దుకున్న ప్రత్యేక దినం మేడే అని, 1986 మే ఒకటి అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు అతిపెద్ద ఉద్యమానికి స్వీకారం చుట్టారని, రోజుకి 8 గంటల పని దినం కోసం వారు పోరాటం చేశారన్నారు.ఈఉద్యమంలో పలువురు కార్మికుల సైతం ప్రాణాలు కోల్పోయారని, వారి త్యాగాలు గుర్తుగా 1989 ప్యారిస్ లోని రెండవ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో మే 1 ను ప్రపంచ కార్మికుల దినోత్సవం గా ప్రకటించారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటి మెంబెర్స్ తేజవత్ రాంబాబు, సంఘ బుచ్చయ్య, చంద్రగిరి ఎల్లయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, ఆకుల రాజన్న, మెట్ట సుధాకర్, మేకల రాజయ్య, ఏరియా సెక్రటరీ బత్తుల వేణు, సిహెచ్పి ఫిట్ సెక్రటరీ శనిగరపు రామన్న, సివిల్ ఫిట్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్, గోపి, మల్యాల బాలకృష్ణ, గంగయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, గోపు రాజం, రామకృష్ణ, భాస్కర్, రామ్ సాయి, మహిళ నాయకురాళ్లు పుష్ప, సునీత, శారద కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కేసులో ఉన్న ఎడ్లను అనధికారికంగా, దుర్వినియోగం చేస్తే గోశాల యజమానులపై కఠిన చర్యలు

**ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**

**గుడిహత్నూర్‌లో కామధేను గోశాల యజమాని, నిర్వాహ కుని పై కేసు నమోదు**

**గోషాల యజమానులకు కోర్టు ఆధీనంలో, కేసులో ఉన్న ఎడ్ల ను జాగ్రత్తగా కాపాడాలి**



**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** కేసులో ఉన్న ఎడ్లను అనాధికారికంగా దుర్వినియోగం చేస్తే ఘోషాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉట్నూరు ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ హెచ్చరించారు దుర్వినియోగం చేసిన గుడిహత్నూర్ లోని కా మధేను గోషాల యజమాని, ని ర్వాహకునిపై ఇదివరకే కేసు న మోదు చేయడం జరిగిందని ఆ మె పేర్కొన్నారు. గోశాల యజ మానులకు కోర్టు ఆధీనంలో కే సులో ఉన్న ఎడ్లను జాగ్రత్త గా కాపాడాలని ఆమె సూచించా రు. క్రైమ్ నెంబర్ 51 /25 చెం దిన కేసులో 15 ఎడ్లను కామ దేను గోశాలకు పంపగా, కామ దేను గోశాల గోశాల యజమా ని ఆర్యన్, నిర్వాహకుడురాజు అందులోని 11 ఎడ్లను ఇతరు లకు అనధికారికంగా, దుర్విని యోగం చేసి ఇవ్వడం జరిగిం దని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఈ వి షయంపై గుడిహత్నూర్ పోలీ స్ స్టేషన్ లో సుమోటో గా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఎ1 ఆర్యన్, ఎ 2 రా జు పై క్రైమ్ నెంబర్ 80/25 తో అండర్ సెక్షన్ 316(3), 314 బి ఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపా రు. గోశాల యజమానులకు పలు సూచనలు చేస్తూ కోర్టు ద్వారా కానీ, కేసు నమోదు ద్వారా గోశాలలో తాత్కాలికం గా ఉంచిన ఎడ్లను అమ్మడం గానీ, ఇతర రైతులకు కిరాయి కి గాని ఇవ్వడం చేయరాదని, వాటిని దుర్వినియోగం చేసుకో కుండా ఉండాలని సూచించా రు. దుర్వినియోగం చేసిన, ఇ తర చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# గంజాయిపై ఉక్కుపాదమే

**గంజాయిని ఆదిలాబాద్ జిల్లాలో కనుమరుగు చేస్తాం**

**గత మార్చి 10 నుండి ఇప్పటి వరకు 34 కేసులు నమోదు**

**12 కిలోల డ్రై గంజాయి, 181 గంజాయి మొక్కలు స్వాధీనం**

**56 మంది నిందితుల అరెస్ట్**

**జిల్లా లో ఎడిబి- ఎన్ఎబి ద్వా రా గంజాయి పై ఫోకస్**

**మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహ న కార్యక్రమాలు**

**ఎలాంటి సమాచారం అయినా 8712659973అందించవచ్చు**



**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి ని పూర్తిగా కనుమరుగు చేస్తా మని ఇకనుంచి గంజాయి పై ఉక్కు పాదమే మోపు తామని అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. గత మార్చి 10 నుండి ఇప్పటి వర కు జిల్లాలో 34 కేసులు నమో దు చేయడం జరిగిందని 12 కి లోల డ్రై గంజాయి 181 గం జాయి మొక్కలు స్వాధీనం చే సుకున్నామని, 56 మంది నిం దితులను అరెస్టు చేయడం జ రిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఏడిబి-ఎన్ఏబి ద్వా రా గంజాయి పై ఫోకస్ చేస్తా మని, మాదకద్రవ్యాల నిర్మూ లనకు ప్రజల్లో పెద్ద ఎత్తున అ వగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తామని, ఎలాంటి సమాచా రం అయినా 871265973 కి సమాచారం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్ర జలకు మాదకద్రవ్యాలు, గం జాయి పై అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచడం జరుగుతుందని ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హజాన్ ఐపిఎస్ తెలియజేశా రు. ఆదిలాబాద్ జిల్లా లో గం జాయి ని పూర్తిగా నిర్మూలించే వరకు జిల్లా పోలీసు యంత్రాం గం తగిన చర్యలను చేపడు తుందని తెలిపారు. జిల్లాలో గంజాయి వర్తక దారులను, పండించే వారిని, వినియోగ దారులను గంజాయి పై ఉక్కు పాదం వేసి అణచివేస్తామని తెలిపారు. ముఖ్యంగా యువ తకు మారుమూల గ్రామాలలో ని ప్రజలకు గంజాయి పై అవ గాహన కల్పించి, వాటి వల్ల క లిగే అనర్థాలను తెలియజేసి చైతన్యపరచడం జరుగుతుం దని తెలిపారు. గంజాయి పం డించే వాటిని ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి సౌకర్యాలను రాకుం డా జిల్లా పాలనా యంత్రాంగా నికి సిఫార్సు చేస్తామని తెలిపా రు. గంజాయి వర్తకులు వ్యాపా రులు ఎంతటి వారైనా ఉపేక్షిం చేది లేదని, గంజాయి సరఫరా దారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పు చేసిన ప్రతి ఒక్కరిని వి డిచి పెట్టేది లేదని హెచ్చరిం చారు. గత నెల పదవ తారీకు నుండి ఇప్పటివరకు జిల్లాలో 34 గంజాయి కేసులు నమోద య్యాయి, అందులో 56 మంది నిందితులను అదుపులోకి తీ సుకొని కటకటాలకు తరలించ డం జరిగిందని తెలిపారు. ఇ ప్పటివరకు నమోదైన కేసుల లో 12 కిలోల డ్రై గాంజా,181 గంజాయి మొక్కలను స్వాధీ నం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ బహిరంగ మార్కె ట్లో రూ 23,21,550/- ఉంటుం దని తెలిపారు. అందరి సమిష్టి కృషితో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయ్ జిల్లాలో కనబడకుం డా చేస్తాం అన్నారు. ఇప్పటి వ రకు జిల్లా లో గంజాయి సాగు చేస్తూ నమోదైన నాలుగు కే సులలో నిందితులకు ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. ఆది లాబాద్ జిల్లాలో ఎడిబి -ఎన్ ఎ బి (ఆదిలాబాద్ నార్కోటిక్ బ్యూరో) మొదలై చురుకుగా వి ధులు నిర్వర్తిస్తుందని, గంజా యిని పండించే వారిని వర్తకు లను పట్టుకోవడంలో కీలకపా త్ర పోషిస్తుందని తెలిపారు. అ దేవిధంగా గంజాయి పై మాదక ద్రవ్యాల పై ఎలాంటి సమాచా రం అయినా 8712659973 నంబర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచ బడతాయని తె లిపారు.

# ఆల్ఫాన్సా కాన్వెంట్ హైస్కూల్‌లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం





**రామకృష్ణాపూర్, మే01 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారిచే గురువారం సమ్మర్ క్యాంప్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ టెన్సీ సిస్టర్, షిరిడి సాయిబాబా నాట్య కళామండలి ప్రధాన కార్యదర్శి మాలకొండయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్పర్సన్ ఎర్రవెల్లి మెర్సీ రాణి మాట్లాడుతూ 2025 మే 01 నుండి మే 30 వరకు, ఉదయం 6 నుండి 11 వరకు, సాయంత్రం 4:30 నుంచి 7 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సమ్మర్ క్యాంప్ లో యోగ, కూచిపూడి, అడ్వాన్స్ ఆసనాస్, భరతనాట్యం, కర్రసాము, ఫోక్ డ్యాన్స్, కరాటే మార్షల్ ఆర్ట్స్, వెస్ట్రన్ బ్రేక్ డాన్స్, జుంబా డ్యాన్స్, అధర్ స్టేట్ డ్యాన్సులు, నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ అనంతరం పిల్లలందరికీ మెమంటోస్, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో ప్రతి ఒక్క చిన్నారులు, పెద్దలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారు ఆల్ఫా కాన్వెంట్ హై స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగ కరసము మాస్టర్ రాహుల్, మార్షల్ ఆర్ట్ మాస్టర్ చైతన్యం, క్లాసికల్ మాస్టర్ డాక్టర్ ఎండి మోహినుద్దీన్, వెస్ట్రన్ బ్రేక్ ఫోక్ మాస్టర్ డి.ఎస్ దుర్గా, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5 సిర్పూర్ కాగజ్ నగర్‌కు కేంద్ర మంత్రి గడ్కరీ రాక



## జాతీయ రహదారి 363 శంకు స్థాపన
## ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** కేంద్ర రోడ్డు రవాణా సంస్థ శాఖ మంత్రి నితిన్ గడికరి ఈనెల 5న సిర్పూర్ కాగజ్ నగర్ కు రానున్నట్లు ఆదిలాబాద్ పార్ల మెంటు సభ్యులు గోడం నగేష్ తెలిపారు. 363 వ జాతీయ ర హదారికి ఈ సందర్భంగా మం త్రి శంకుస్థాపన చేయనున్నార ని ఆయన పేర్కొన్నారు. గురు వారం కొమరం భీమ్ ఆసిఫా బాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగ ర్ లో బీజేపీ నాయకులు, కా ర్యకర్తలతో జరిగిన ప్రత్యేక స మావేశంలో ఎంపీ గోడం నాగే ష్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా గోడం నగేష్ కేంద్ర మంత్రి గడ్కరీ రాక సందర్భంగా కార్య కర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 5 న కేంద్ర రోడ్డు రవా ణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, తో పాటు రాష్ట్ర బీజేపీ అధ్య క్షులు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కూ డా రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిర్పూర్ కాగజ్ న గర్ లో జాతీయ రహదారికి శం కుస్థాపన చేయ నున్నారని చె ప్పారు. ఈ సందర్భంగా కేంద్ర బీజేపీ



ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో తె లంగాణ రాష్ట్రంలో 2500 కిలో మీటర్లు జాతీయ రహదారికి ని ధులు ఇచ్చి నిర్మాణం పూర్తి చే సిందని, ఇదే సందర్భంగా జాతీ య రహదారి 363, మంచిర్యా ల, ఆసిఫాబాద్, సిర్పూర్ కాగ జ్ నగర్ 4 లైన్ జాతీయ రహ దారికి □ 3500 కోట్ల తొ నిర్మా ణం పూర్తి చేసి ఈ నెల 5న కేం ద్ర మంత్రి నితిన్ గడ్కరిచేతుల మీదుగా శంకుస్థాపన చేయను న్నారని అన్నారు. ఈ సంద ర్భంగా సిర్పూర్ కాగజ్ నగ ర్ లో ప్రజా అభినందన సభ ఏ ర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వంచే పడుతున్న అభివృద్ధి పనుల ను వివరిస్తారని అన్నారు. ఈ సభకు బీజేపీ నాయకులు, కా ర్యకర్తలు ప్రజలను పెద్ద మొ త్తంలో సభా కార్యక్రమంలో భా గస్వామ్యం చేయాలనీ, సభ స మావేశం విజయవంతం చే యాలనీ కార్యకర్తలు నాయకు లకు ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ కాగజ్ నగర్ శాసన సభ్యులు పాల్వా యి హరీష్ బాబు, ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులుశ్రీశైలం, మంచిర్యాల బీజేపీ జిల్లా అధ్య క్షులు రఘునాథ్ రావు, మాజీ శాసన సభ్యులు శ్రీదేవి, కొత్తప ల్లి శ్రీనివాస్ రావ్, అరిగేళ నాగే శ్వర్ రావు, బీజేపీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్యను తీర్చిన ప్రజాప్రతినిధులు

**బాసర మే 1 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసరలోని శారదనగర్,మైలాపూర్,పోచమ్మగల్లి,కోత్వాల్ గల్లి,దోబిగల్లిలో త్రాగునీటి సమస్య ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంత్రి.సీతక్కకు కాలనీవాసులు తెలపడంతో వెంటనే మంత్రి స్పందించి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ పథకం కింద పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ఆయాకాలనీలో త్రాగునీటి సమస్య లేకుండా త్రాగునీటి ట్యాంక్ లను కట్టి,బోర్లను వేయించారు.మంత్రి.సీతక్క, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ త్రాగునీటి సమస్య తీర్చినందుకు వారికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.మమ్మాయి. రమేష్ తో పాటు సంజీవరావు దేశాయ్, సాయిలు,రాజు దేశాయ్,కాలనివాసులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి:

**కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 1 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ, సిఎంఆర్ సరఫరాలో ప్రతీ మిల్లరూ గడువులోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇక నుంచి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని కేటాయించాలంటే వారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి ధాన్యాన్ని ప్రభుత్వానికి అందజేస్తామన్న ఒప్పందం చేసుకుంటేనే వారికి ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా, యాక్షన్ ప్యాడికి సంబంధించిన మిగిలిన మొత్తం వెంటనే డిపాజిట్ చేయాలని సూచించారు. రైస్ మిల్లులలో హమాలీల సంఖ్యను పెంచి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సరఫరా చేసిన సిఎంఆర్, మిగిలిన ధాన్యం, రోజువారీగా తరలిస్తున్న లారీల వివరాలను రైస్ మిల్లుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు మిల్లుల్లో ధాన్యం నిల్వ, సామర్థ్యం, అన్‌లోడింగ్ పరిస్థితులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రోజువారీ నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, ఎల్డిఎం రామ్ గోపాల్, పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.



## తిర్పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**లక్ష్మణ చాంద, మే1 (ప్రజా జ్యోతి)** తిర్పేల్లి గ్రామంలో గురువారం రోజున ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ప్రారంభించారు. వారు రైతులతో మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే తమ వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. దళారు లను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొన్న భీమేష్, సుభాష్, బిరుకుల నర్సయ్య, గ్రామ వీడీసీ సభ్యులు శ్రీనివాస్, మోహన్, శంకర్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.




## ఆదివాసీ యువకులకు వాలీబాల్ కిట్ పంపిణీ

**బోథ్, మే 1 (ప్రజా జ్యోతి)** బోథ్ పట్టణం సాయి నగర్ కి చెందిన ఆదివాసీ యువసేన సభ్యులకు గురువారం వాలీబాల్ కిట్లను మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అనిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాసం అనిల్ మాట్లాడుతూ ఆటల వలన శారీరక ఆరోగ్యం మెరుగు పడుతుంది అని అలాగే ఆటలు ఆడి మండలం కి జిల్లా స్థాయిలో ఎంపిక అవ్వాలి అని మంచి పేరు తేవాలి అని తెలిపారు. అలాగే భవిష్యత్తు లో ఆదివాసీ యువకులకు అన్ని రకాలుగా సేవలు అందిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆదివాసీ యువకులు పాల్గొన్నారు...



## బాసరలో ఘనంగా మే డే ఉత్సవాలు

### కార్మికుల ఐక్యతకై సీఐటీయూ పిలుపు

**బాసర మే 1 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా బాసరలో మే డే ఉత్సవాలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. పంచాయతీ కార్యాలయం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%్రూఎజ%) ముందు జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ బాసర సీఐటీయూ మండల నాయకులు నగేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు సీఐటీయూ జిల్లా నాయకురాలు రజియా,బాసర ఐఐఐటి నాయకులు పిరాజీ లు అధ్యక్షత వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ కుమార్ మాట్లాడుతూ ు "కార్మికులు తమ హక్కుల సాధనకు కుల, మత, ప్రాంత విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా ముందుకెళ్లాలి. సమ సమాజ నిర్మాణమే మన లక్ష్యం."అలాగే కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ "దేశాన్ని చీల్చేందుకు మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉగ్రవాదుల కుట్రను కార్మికులు శక్తివంతంగా ఎదుర్కోవాలి, అన్నారు. కాశ్మీరీ ప్రజలు మానవత్వాన్ని చాటారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శ: కిషన్ కుమార్ మాట్లాడుతూ, "కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను క్రమంగా అమలు చేస్తోంది. కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ అనుకూలమైన 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చారు. ఇవి కార్మికుల హక్కులను నాశనం చేసే ప్రయత్నం," అన్నారు. "12 గంటల పని చట్టబద్ధత, కార్మిక సంఘాల ఉనికి మీద ముప్పు, పేద ప్రజల సంక్షేమానికి కేటాయింపులు తగ్గించడం ఇవన్నీ కార్మికులు ఐక్యంగా ఎదుర్కోవాల్సిన సందర్భం," అని అన్నారు. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు కార్మిక హక్కుల పరిరక్షణకు దేశవ్యాప్తంగా మే 20న కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, తెలంగాణ రాష్ట్ర కార్మికులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. "ఈ సమ్మె ద్వారా కార్మిక చట్టాల పునరుద్ధరణ, పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ వంటి డిమాండ్లపై పోరాటం కొనసాగుతుంది," అని చెప్పారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకురాలు రజియా బేగం సవిత రేఖ లక్ష్మి నాగేష్ ఆశా, అంగన్వాడీ, పంచాయతీ సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.



## నూతన సీనియర్,జూనియర్ సివిల్ జడ్జిలకి స్వాగతం పలికిన న్యాయవాదులు

**లక్షెట్టిపేట,మే 1(ప్రజాజ్యోతి):** లక్షెట్టిపేట నూతన సీనియర్ సివిల్ జడ్జి డి రామ్మోహన్ రెడ్డి,జూనియర్ సివిల్ జడ్జిగా కాసమల్ల సాయికిరణ్ ఛార్జ్ తీసుకున్న సందర్భంగా జడ్జిలను స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు వారికి గౌరవంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష,కార్యదర్శులు కొమిరెడ్డి సత్తన్న,నలినికాంత్, ప్రదీప్ కుమార్,న్యాయవాదులు వారిని శాలువాతో,పుష్పగుచ్చాలతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో జాయింట్ సెక్రటరీ, సత్యగౌడ్,కోశాధికారి సుమన్ చక్రవర్తి,లేడీ రెప్రెసెంటేటివ్ పద్మ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రకాశం,శివశంకర్, ఏజిపి సత్యం, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు, భూమరెడ్డి,గోవిందరావు , కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్,గాండ్ల సత్యనారాయాణ,రవీందర్, పాల్సన్,రాజేశ్వర్, తాజోద్దీన్,ఆనంద్ బాబు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మే డే సంబరాలు

**బోథ్, మే 1 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో మే డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీడీ కార్మికురాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోదావరి జెండా ఆవిష్కరించడం ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడుబి.గోవర్ధన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం,వారి జీవిత ప్రమాణాలు మెరుగుపరచడం కోసం నేటికీ పోరాటాలు చేయాల్సి వస్తుందని ప్రభుత్వాలు కార్మికులను భౌతికంగా వాడుకుంటున్నారు తప్ప మనుషులుగా గుర్తించడం లేదని కార్మికుల కనీస వేతనం, మెరుగైన జీవన ప్రమాణాలు, వైద్య సదుపాయాలు కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ , ఆటో యూనియన్, బీడీ కార్మికుల యూనియన్ సభ్యులతో పాటు సిపిఐ నాయకులు.గోవర్ధన్.గోదావరి మున్సిఫ్,మహేష్,ప్రసాద్, ఆశన్న. ఆటో యూనియన్ సగిర్ రాజు సజీద్. ఖలీల్ బీడీ కార్మికులు కవిత.గౌరీ బాయ్.భాగిర్త.మల్లవ్వ పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మా వోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
### అదిలాబాదులో ఆదివాసి గిరి జనుల ర్యాలీ
### కలెక్టరేట్ ఎదుట ధర్నా.. గేటుకు వినతి పత్రం



**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** తెలంగాణ చత్తీస్గడ్ తదితర అ భయారణ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్ర భుత్వాలు చేపడుతున్న ఆపరే షన్ కగార్ ను వెంటనే నిలిపి వేయాలని ఆదివాసి గిరిజను లు డిమాండ్ చేశారు. మధ్య భారత దేశం లోనీ ఆది వాసు లపై జరుపుతున్న మారణ హెూ మాన్ని, ధమన కాండను కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు వెంటనే ఆ పాలని ఆపరేషన్ కగార్ వెంట నే నిలిపివేసి మావోయిస్టుల తో శాంతి చర్చలు జరిపి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని, ఆది వాసులపై జరుపుతున్న దాడు లను వెంటనే ఆపాలని డిమాం డ్ చేస్తూ గురువారం ఉదయం 10:30 గంటలకు ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ముం దు నిరసన తెలిపారు. అనంత రం గేటుకు మెమో రాండం స మర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మా ట్లాడుతూమధ్య భారత దేశం లోని ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టుల పేరుతో ఇప్ప టికే వందలాది మంది ఆది వా సీలను హత్యలు చేస్తూ మా యం చేస్తూ ఆత్యాచారాలు, మానభంగాలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ని ర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తు న్నాయని అన్నారు. భారత రా జ్యాంగంలో పొందు పరిచిన ఆ దివాసి చట్టాలను పూర్తిగా ఉ ల్లంఘిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వేలాది మంది పారా మిలటరీ బలగాలను ఆదివాసీ లు నివసిస్తున్న గూడేలపై దా డులు చేసి హత్యలు చేస్తున్నా రని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆపరేషన్ కగార్ వెంటనే ఆపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చ లు జరిపి ఆదివాసీలను కాపా డాలని ఆదివాసి హక్కుల పో రాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ తరపున డిమాం డ్ చేస్తున్నామన్నారు. దేశంలో ని మేధావులు,బుద్ధి జీవులు, ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక క ర్షక, వర్గాల ప్రజలు ఈ ఆప రే షన్ కగార్ పేరుతో ఆదివాసీల పై చేస్తున్న మారణ హెూమాన్ని అత్యాచారాలు, మానభంగా లను అన్ని వర్గాల ప్రజలు, ప్ర జా సంఘాలు, మేధావులు, వి ద్యావంతులు, బుద్ధి జీవులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థి ని, విద్యార్థులు సంఘీ భావం తెలుపాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కులసంఘాలు ఆయా రాజకీయ పార్టీలు, ప్రజా సం ఘాల ప్రతినిధులు, బుద్ధి జీవు లు, యువ జనులు కార్మిక, కర్ష క వర్గాల ప్రజలు, మహిళలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,వెట్టి మనోజ్, జిల్లా ప్రధాన కార్యద ర్శి, గోడం రేణుక, ఆదివాసి మ హిళా సంఘం జిల్లా అధ్యక్షురా లు, ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపా ధ్యక్షురాలు, సలాం వరుణ్ ఆ దివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రం గణప తి డివిజన్ ఉపాధ్యక్షులు, గే డంవిష్ణు ఆదివాసి యువజన సంఘం నా యకులు, వెడ్మ ము కుందరావు మండల అధ్య క్షుడు, కుడిమేత జంగు సర్పం చ్ ఆత్రం భుజంగ రావు రైతు సంఘం అధ్యక్షులు దుర్వజుగ ది రావు, మండల అధ్యక్షుడు ఇంద్రవెల్లి, ఛిక్రంసోము ఆదివా సి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులాల్లో పెరిగిన పదవ తరగతి ఉత్తీర్ణత శాతం

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 99 శాతం ఉత్తీర్ణత
### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త



**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది గిరిజన గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి ఉ త్తీర్ణత శాతం పెరిగినట్లు ఐటి డిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు.గిరిజన గురు కులాల్లో పదవ తరగతి 2025 ఫలితాల్లో గిరిజన విద్యార్థుల 99 శాతం ఉత్తీర్ణత సాధించి న ట్లు ఒక్క ప్రకటనలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు.గత సంవత్సరం లో (2024) 96.33 శాతం ఫలి తాలు రాగ ఈ సంవత్సరం 3 శాతం ఉత్తీర్ణత పెరిగిందన్నా రు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 గిరిజన బాల, బాలికల గు రుకుల్లాలో బాలికలు 595మం ది పరీక్ష రాయగా అందు లో 591 ఉత్తీర్ణత సాధించారని, బాలురు 260 మంది పరీక్ష రా యగా అందులో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇందు లో మొత్తం 855 మంది లో 84 4 మంది విద్యార్థినివిద్యార్థులు విజయం సాధించారని వివరిం చారు. ఈ విజయాన్ని సాధిం చడానికి మిషన్ లక్ష్యం అనే కా ర్యక్రమాన్ని ప్రత్యేకించి గురు కు లాల్లో పిఓ అమలు చేశారు.ఈ విజయాన్ని ప్రిన్సిపాల్, ఉపా ధ్యాయులు, నాన్ టీచింగ్ సి బ్బంది ఎంతో కృషితో సాధిం చారని, వారికి పి ఓ ప్రత్యేక అ భినందనలు తెలిపారు.ఉత్తమ ఫలితాలు రావడం పై ఆదిలా బాద్ ఆర్ సి ఓ పి. ఆగస్టిన్, ఆ ర్ సి ఆఫీస్ సిబ్బంది నరేష్, జ్ఞా నేశ్వర్, సుంగు, ఐటిడిఏ ప్రాజె క్టు అధికారినీ కలిసి శుభాకాం క్షలు తెలిపారు.



## మేడే సంబరాలు జరుపుకున్న లింగాపూర్ ఉపాధి కూలీలు

**కడెం, మే 1 (ప్రజా జ్యోతి):** కార్మికుల శ్రమను ప్రభుత్వాలు గుర్తించాలని కడెం మండలం లోని లింగాపూర్ గ్రామ ఉపాధి కూలీలు కోరారు. మే డే సంద ర్భంగా నర్సాపూర్ గ్రామ సమీ పంలో ఉన్న అడవిలో పనిచే స్తున్న ఉపాధి కూలీలు మే డే ఉత్సవాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపా రు.శ్రమను గౌరవిద్దాం,శ్రమను గుర్తిద్దాం, కార్మికులకు సమాన పనికి, సమాన వేతనం ఇవ్వా లని ప్రభుత్వాలను కోరారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో బాసర ఐఐఐటి వద్ద మే డే జెండా ఆవిష్కరణ

**బాసర మే 1 (ప్రజా జ్యోతి)** బాసర, మే డే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాసర ఐఐఐటి ప్రధాన ద్వారము వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో బాసర ఐఐఐటి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిరాజీ సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ కుమార్ మాట్లాడుతూ %-% “కార్మికులు కుల, మత, ప్రాంత భేదాలను త్రోసిపుచ్చి ఐక్యత సాధించి సమసమాజ నిర్మాణం కోసం ముందుకు సాగాలి. కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన దాడిని కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తున్నది. ఉగ్రవాదులు మతం పేరుతో దేశాన్ని చీల్చాలనే కుట్రలను ప్రజలు ఐక్యంగా ఎదుర్కోవాలి,” అని పేర్కొన్నారు. అలానే కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్, అప్రెంటిస్ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నారని, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి హక్కులను కట్ చేస్తూ నూతన పెన్షన్ పథకాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల మన్నింపులు ఇవ్వడంతో పాటు, ప్రభుత్వ రంగ ఆస్తులను కార్పొరేట్లకు అప్పగిస్తూ ప్రజా ఆస్తులను దోచుకుంటున్నారని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి కనీసం 200 పని దినాలు, రోజుకు రూ.600/- కూలీ కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర నిర్ధారణ చేయకపోవడంతో వేలాది మంది ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితిని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన 2025 మే 20న ప్రకటించిన దేశవ్యాప్త సమ్మెకు రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, బాసర ఐఐఐటి కార్మికులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో సమ్మర్ క్యాంప్ క్రీడా పోటీలు

**ఖానాపూర్ మే 1( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం విద్యార్థులకు సమ్మర్ క్రీడా క్యాంపును తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసవికాల సెలవుల్లో భాగంగా విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన సమ్మర్ క్యాంప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతోపాఠశాలలు పునర్ ప్రారంభం అయ్యేంతవరకు ఈ క్రీడా పోటీలు జరుగుతాయని ఆసక్తి గల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని క్రీడల్లో నైపుణ్యం సాధించాలన్నారు అన్నారు కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ పీడిలు ఇమ్రాన్, రవీందర్ గౌడ్, పీటీలు ఇర్ఫాన్, రామకృష్ణ,ఆరిఫ్, హెల్త్ సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఉద్యానవనం అధికారుల సంఘం (టిజిఎచ్ఓ) కార్యవర్గం

**రాష్ట్ర అధ్యక్షునిగా ఐటీడీఏ ఉ ట్నూర్ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అధి కారుల సంఘం (టిజిఎచ్ ఓ) ఎన్నికలు నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులుగా ఆదిలాబాద్ జిల్లా ఐటిడిఏ ఉట్నూరు ప్రాజె క్టు ఉద్యానవనం అధికారి (పీ హెచ్ఓ) సందీప్ కుమార్ ఎన్ని కయ్యారు.ఉద్యానవనం శాఖ చరిత్రలో మొట్ట మొదటిసారి హోరా హోరీగా జరిగిన ఈ ఎ న్నికల్లో గుడి మళ్ల సందీప్ కు మార్ ఎన్నికయ్యారు. తెలం గాణ గెజిటెడ్ అధికారుల సం ఘం అధ్యక్షులు ఏలూరి శ్రీని వాసరావు, కార్యదర్శి సత్యనా రాయణ, ఎన్నికల అధికారి శ్రీ రామ్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి ని ష్ ఆధ్వర్యంలో జరి గిన ఈ ఎన్నికల్లో సందీప్ కు మార్ విజయం సాధించారు. తదుపరి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షు లు ఏలూరు శ్రీనివాసరావు చే తుల మీదుగా సందీప్ కుమా ర్, ఇతర సభ్యులు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ ఎన్నికల్లో కార్యదర్శిగా విద్యా సాగర్ (నల్గొండ), సహా అధ్య క్షులుగా అనంత్ రెడ్డి (నల్గొం డ), కోశాధికారీగా జలంధర్ (జీ డిమెట్ల), మహిళా అధ్యక్షురా లిగా అనిత శ్రీ (ఖమ్మం) గెలు పొందారు.తదనంతరం నూత నంగా గెలిచిన ఉద్యాన అధి కారుల సంఘం సందీప్ కుమా ర్ ఆధ్వర్యంలో టిజిఓనాయ కులు ఏలూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీరామ్ రెడ్డి, శ్రీనిష్ తదితరులతో కలిసి ఉ ద్యాన శాఖ సంచాలకులు యా స్మిన్ బాషాను మర్యాద పూర్వ కంగా కలిసి క్షేత్రస్థాయిలో ఎదు ర్కొంటున్న సమస్యలను వివ రించారు. ఉద్యాన అధికారుల సంఖ్యను రెట్టింపు చేయాలనీ, ఉద్యాన విస్తరణ అధికారుల పోస్టులు క్రియేట్ చేసి భర్తీ చే యాలనీ, దీర్ఘకాలికంగా పెం డింగ్ లో ఉన్న పదోన్నతులు చే పట్టాలని, క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఎచ్ ఓ లకు వాహన సదుపాయం కల్పించాలని వి నతి పత్రం ఇచ్చారు. ఈ మేర కు సంచాలకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సాను కూలంగా స్పందించారు. ఈ మేరకు సందీప్ కుమార్ మా ట్లాడుతూ ఉద్యాన అధికారుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి ఎప్పటి కప్పుడు తీసుకొని వె ళ్తూ, వాటికి పరిష్కారం లభిం చేలా ప్రయత్నం చేస్తామని, ఉ ద్యాన అధికారుల సంక్షేమం కో సం కృషి చేస్తానని స్పష్టం చేశా రు.

# వాల్టా చట్టం అనుసరించి ఇసుకను వెలికి తీయాలి

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉచిత ఇసుకను సద్వినియో గం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో మే 1, (ప్రజా జ్యోతి)** ఇసుక నిలువ ఉన్న ప్రాంతాల లో వాల్టా చట్టం అనుసరించి ఇసుకను వెలికి తీయాలని, ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మి స్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులు ప్రభుత్వ అంద చేస్తున్న ఉచిత ఇసుకను సద్వినియో గం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు.ఇసుక వెలికితీత, రవాణా పై లైన్ డిపార్ట్మెంట్స్, ఇసుక జాయింట్ ఇన్స్పెక్షన్ పై కలెక్టరె ట్ సమావేశ మందిరంలో గురు వారం నిర్వహించిన సమావే శం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.తహసీల్దార్ల పర్యవేక్షణలో సరఫరా ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వపరంగా చేపట్టే నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందించే విధంగా పెన్ గంగ లో ఇసుక లభ్యతపై ఇటీ వల సంయుక్త పరిశీలన చే ప ట్టిన మైనింగ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల అధి కారులు జైనథ్, భీంపూర్, తాం సి, బేల మండలాల్లోని నది ప రీవాహక ప్రాంతాల్లోని వాల్టా చ ట్టం అనుసరించి ఇసుక వెలి కి తీయాలని నిర్ణయించారు. త హసీల్దార్ల పర్యవేక్షణలో ఇసుక సరఫరా ప్రక్రియ చేపట్ట నున్నా రని, ఎంపిక చేసిన భీంపూర్ మండలం అంతర్గాంలో ఇసుక మందం 1.5 మీటర్లుగా గుర్తిం చిన అధికారులు గుబిడి, వ డూర్, తాంసి-కే గ్రామాల్లో, అ లాగే జైనథ్ మండలంలోని సాంగ్వి -కే, ఆనంద్ పూర్, భోర జ్ మండలంలో డోల్లరా, పెండ ల్వాడలో 0.5 మీటర్లుగా, బేల మండలంలో మణియర్పూర్, సాంగిడి గ్రామాల్లో 1.5 మీ ట ర్లుగా ఉన్నట్లు గుర్తించారు. ఆ యా గ్రామాల్లో నుంచి ఇసుక ను ఉచితంగా సరఫరా చేయ డం జరుగుతుందని ఆయా మండలాల తహసీల్దార్ల ఆధ్వ ర్యంలో ఉచిత ఇసుక సరఫరా చేపట్టి, ఇసుక అవసరమున్న ఇందిరమ్మ లబ్దిదారులు, ప్రభు త్వ భవనాల నిర్మాణాలు చేప ట్టే కాంట్రాక్టర్లు ముందుగా సం బంధిత తహసీల్దార్లకు దరఖా స్తు చేసుకొని వారికి ప్రాధాన్యత క్రమంలో తహసీల్దార్ లు వే బిల్లులు జారీ చేయడం జరు గుతుందన్నారు. వాటి ఆధా రంగా నిర్దేశించిన సమయాల్లో ఇసుకను తీసు కెళ్లాల్సి ఉం టుందని, ఆయా వాహనాల డ్రైవర్లకు లైసెన్స్ తో పాటు వా హనానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఇసుకను ఎ క్కడికి తీసుకెళ్తున్నారనేది త హసీల్దార్ల కు తప్పనిసరిగా స మాచారంఅందించాలని, ఎక్క డ డంప్ చేశారనేది వారు స్వ యంగా పరిశీలిస్తారన్నారు. ని బంధనలకు విరుద్ధంగా డంప్ చేసినా, నిర్దేశిత పనులకు కా కుండా ఇతర వాటికి తరలించి నా చట్టప్రకారం ఆ డంప్ ను సీ జ్ చేయడంతో పాటు బాధ్యు ల పై చర్యలుంటాయని , అక్ర మంగా రవాణా చేస్తే మొదటి సారి 5000, రెండవ సారి 15, 000 జరిమానా విధించడం జ రుగుతుందని తెలిపారు. అం తకంటే ఎక్కువసార్లు ఇసుక ఆక్రమణలు జరిగితే నిబంధన ల ప్రకారం ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు ఇసుక అవసరము న్న వారు ఈ అవకాశాన్ని సద్వి నియో గం చేసుకోవాలని ఆ యన సూచించారు.ఈ కార్య క్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, ఆర్డీఓ వినోద్ కుమార్, సం భందిత అధికారులు, తది త రులు పాల్గొన్నారు.



# క్షతగాత్రులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఇచ్చోడ రూరల్ మే 1,( ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలకేంద్రంలోని కోకస్ మన్నూర్ బైపాస్ వద్ద గురువారం సాయంత్రం జరిగి న రోడ్డు ప్రమాదంలో గాయప డ్డ క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ పరా మ ర్శించి డాక్టర్లతో మాట్లాడి క్షత గాత్రులను మెరుగైన వైద్యం అందించాలి అని అధికారుల కు ఆదేశించారు.అదేవిధంగా క్షతగాత్రులను ధైర్యంగా ఉం డాలని, తాను ఎప్పుడూ అం దుబాటులో ఉంటానని ధైర్యం చెప్పారు. వీరితో పాటు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వివిధ మండలాల నాయకులు, కార్య కర్తలు, అభిమానులు తదితరు లు ఉన్నారు.



# కార్మికులకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో మే 1 (ప్రజా జ్యోతి)** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేరడిగొండ మండలంలోని త మ నివాసంలో శ్రమజీవులను సన్మానించి శు భాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా కార్మికు లకు రూ 10 వేలు ఆర్థిక సా యం అందించారు. ఈ సంద ర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఎన్నో సాంకేతిక పరిజ్ఞానం తో కూడి న యంత్రాలు వచ్చినా ప్రపంచ మనుగడకు మూలం శ్రమశక్తి అని అన్నారు. వెలకట్టలేని కా ర్మిక శ్రమను అందరం గౌరవి ద్దామని, రేయింబవళ్లు శ్రమిం చే శ్రామికులకు గౌరవ మిద్దాం అని, అందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మేడే శుభాకాంక్షలు తెలిపారు.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో పా టు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ రాథోడ్ సజన్, మండ ల కన్వీనర్ శివ రెడ్డి, అనిల్ అ న్న యువ సైన్యం అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, విడిసి అధ్యక్షు డు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీ టీసీ పందరి, బాబులాల్, రాం దాస్ తదితరులు ఉన్నారు.

# అమరవీరుల త్యాగాలను అనునిత్యం స్మరించుకుందాం

**నెన్నెల సమ్మయ్య, సీపీఐ చెన్నూరు మండల కార్యదర్శి**

**ప్రజాజ్యోతి మే 1(చెన్నూరు)** కార్మికుల హక్కుల సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను అనునిత్యం స్మరించుకోవాలని సీపీఐ పార్టీ చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య అన్నారు. గురువారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో 139వ మేడేను పురస్కరించుకొని ఆయన ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, 19వ శతాబ్దంలో కార్మికులు ఎదుర్కొన్న తీవ్రమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల జ్ఞాపకార్థంగా మే 1న మేడే జరుపుకుంటున్నామని, అప్పట్లో కార్మికులు రోజుకు 12 గంటల పైనే పనిచేయాల్సి పరిస్థితి ఉండేదని, తక్కువ జీతాలు, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఉండేవి కావని, ఈ పరిస్థితులు 1986లో అమెరికాలోని చికాగోలో 8 గంటల వర్క్ డే కోసం కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేశారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై పెద్ద బాంబు దాడి జరిగిందని, ఈ సంఘటనలో అనేకమంది ప్రాణాలు కోల్పోగా, చాలామంది గాయపడ్డారని, నాటి నుండి వారి త్యాగాలకి గౌరవంగా ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన వివరించారు. హక్కుల సాధన కోసం అమరులైన వీరుల బాటలో నడుస్తూ, వారి ఆశయసాధనకై కృషి చేస్తామని సమ్మయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ చెన్నూరు టౌన్ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు బడికల మదనయ్య, సూత్రం నారాయణ, ఏదార్ల శంకర్, కంకణాల కృష్ణయ్య, గుండాల లక్ష్మణ్, పాతర్ల తిరుపతి, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్చరికా బోర్డు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు



**ప్రజాజ్యోతి మే 1(చెన్నూర్)** చెన్నూర్ పట్టణ శివారులో విలేకరుల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డు ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చెన్నూరు సీఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. పట్టణ శివారులోని సర్వే నెం. 863లో ఉన్న ప్రభుత్వ స్థలం గతంలో విలేకరుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించగా, పట్టణానికి చెందిన పలువురు బడా బాబులు అట్టి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. గమనించిన తహసీల్దార్ మల్లిఖార్జున్ ఇటీవల అట్టి స్థలంలో హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేయగా, కొద్ది రోజుల్లోనే ఆ బోర్డు కొందరు వ్యక్తులు ధ్వంసం చేయడం కలకలం రేగింది. ఈ ఘటనపై తహసీల్దార్ మల్లిఖార్జున్ చెన్నూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టిన పోలీసులు నిమ్మల మధుకర్, నిమ్మల మహేష్, నిమ్మల మల్లయ్యలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నం చేసేవారు ఎంతవారైనా కఠిన చర్యలు తప్పవని సీఐ దేవేందర్ రావు హెచ్చరించారు.